సకల దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 05, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# 58 వ డివిజన్ లో పర్యటించిన మంత్రి తుమ్మల

## డాక్టర్ కె.వి కృష్ణారావు ఇంట్లో తేనేటి విందు లో పాల్గొన్న మంత్రి తుమ్మల



2 లో..

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలిసిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు







2 లో..

# నేడు ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

- హాజరుకానున్న ముగ్గురు మంత్రులు భట్టి,తుమ్మల, పొంగులేటి
- అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యసేవలు ప్రశాంతి హాస్పటల్
- - యాజమాన్యం డాక్టర్ భరత్ బాబు కేసోజు



2 లో..

# ఖబడ్దార్ గంజాయి స్మగ్లర్స్



2 లో..

డిఎస్పి అబ్దుల్ రెహమాన్

గంజాయి అమ్మేవారు తాగేవారు కనిపిస్తే నాకు సమాచారం ఇవ్వండి - డిఎస్పి అబ్దుల్ రెహమాన్

-లక్ష్మీదేవిపల్లి లోని ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద పోలీసు తనిఖీలలో పట్టుబడ్డ గంజాయి.

-లారీ కంటైనర్ బాక్స్ లో పుష్ప సినిమా తరహా సీక్రెట్ అరా ఏర్పాటు.

-పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు ఒక కోటి 22 లక్షల 50 వేలు ఉండొచ్చని అంచనా.

# మంత్రులను కలిసిన కాంగ్రెస్ మహిళా సంఘం





2 లో..




# నేడు ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) పదేళ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు వైద్యరంగంలో విశేష సేవలందిస్తున్న ప్రశాంతి హాస్పటల్ నూతన భవనంలోకి శుక్రవారం ప్రారంభం కానుందని ప్రశాంతి హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ భరత్ బాబు కేసోజు తెలిపారు. ప్రశాంతి ఆసుపత్రిలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనాతో వణికిపోతున్న సమయంలోనూ తమ వంతు బాధ్యతగా ప్రాణాలు ఫణంగా పెట్టి ఎందరికో వైద్యం అందించినట్లు తెలిపారు. నూతన సదుపాయాలతో, అత్యాధునిక పరికరాలతో నూతన భవనంలో ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తమ ఆసుపత్రిలో 24/7 సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్డియాలజీ, న్యూరోసర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్ సేవలందించనున్నట్లు తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న వైద్యులు తమ ఆసుపత్రిలో ఉన్నట్లు తెలిపారు. వైద్యరంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యసేవలందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, జిల్లాలోని ఎంఎల్ఏలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలు తమ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ టి.హరిప్రసాద్, న్యూరోసర్జరీ డాక్టర్ వి. భాస్కర్, నెఫ్రాలజీ ట్కవైద్యులు డాక్టర్ కృష్ణ ప్రసాద్, యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ వి.జీవన్ కుమార్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.గౌతమ్ వినయ్, జనరల్ సర్జరీ డాక్టర్ హేమంత్ పాటిబండ్ల, ఆర్థోపెడిక్ వైద్యులు రాజ్ కుమార్ చింతపల్లి, ఆసుపత్రి ఇన్‌ఛార్జి మధు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన కాంగ్రెస్ మహిళా సంఘం





ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :రాష్ట్ర మంత్రులను జిల్లా కాంగ్రెస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో పలు మండలాల మహిళా సంఘం అధ్యక్షురాలుగురువారం కలిశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఏన్కూర్ మండల కాంగ్రెస్ నాయకురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కారేపల్లిమండల అధ్యక్షురాలు నాగమణి, జూలూరుపాడు అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక,తదితరులు కలిశారు. వీరితోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గురువారం స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను ప్రగతి భవన్ లో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వినతి పత్రం ను అందజేశారు.ముఖ్యంగా ఆర్ అండ్ బి రోడ్లు ఎర్రుపాలెం నుండి వయా జమలాపురం, రాజుపాలెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం,పెద్ద గోపవరం నుండి గుంటుపల్లి గోపవరం వరకు ఉన్న రోడ్డులో కల్వర్టులు,రోడ్డుకి ఇరు వైపులా డ్రైనేజ్ నిర్మించాలని కోరుతూ ఇంకా మండలం లో పంచాయతీరాజ్ రోడ్లు అభివృద్ధి చేయాలని కోరుతూ రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం త్వరలో పనులు ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు . అలాగే మహిళా కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు గంటా తిరుపతమ్మ ఆధ్వర్యంలో మహిళలు భట్టి విక్రమార్క ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, మండల నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు,వేజెండ్ల సాయి కుమార్ ,లక్కిరెడ్డి అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైటాయించి మున్సిపల్ చైర్మన్ నిరసన

## – ప్రోటోకాల్ పాటించటం లేదంటూ కమీషనర్ పై ఆగ్రహం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం కమీషనర్ నడుచుకోవటం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ రోడ్డుపై బైఠాయించి గురువారం నిరసన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమీషనర్,సిబ్బంది తనకు సరైన గౌరవం ఇవ్వకుండా , మున్సిపాలిటీ ఆద్వర్యంలో పట్టణంలో జరిగే కార్యక్రమాల సమాచారం తెలుపకుండా,తనను ,కౌన్సిలర్లను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని 17వ వార్డులో జరిగిన ప్రజా పాలన కార్యక్తమానికి స్థానిక కౌన్సిలర్,మున్సిపల్ చైర్మన్ కు ఆహ్వానం అందలేదని,ప్రోటోకాల్ మరిచి అధికార పార్టీకి కమీషనర్ వంత పాడుతున్నారని విమర్శించారు.ఈ విషయంపై కమీషనర్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# జనవరి 6న భట్టి కి పౌర సన్మానం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ , జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**మధిర : సూర్య (మేజర్ న్యూస్)**

మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్, శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి జనవరి 6న భారీ ఎత్తులో పౌర సన్మాన కార్యక్రమం జరుగునని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి జరిగే ఈ పౌర సన్మానానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ముఖ్య నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు. మాజీ మార్కెట్ చైర్మన్ రంగ హనుమంతరావు మధిర మున్సిపల్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. బీసీ సెల్ మండల అధ్యక్షులు చిలివేరు బుచ్చి రామయ్య మండల నాయకులు పాటిబండ్ల సత్యంబాబు పారుపల్లి విజయ్ కుమార్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి. చెరుకూరి నాగార్జున పత్తేపరపు సంగయ్య మొండితోక సుధాకర్ యన్నం కోటేశ్వరరావు కరివేద రాంబాబు దుంప వెంకటేశ్వర రెడ్డి ఐఎన్టియుసి మండల అధ్యక్షులు కోరంపల్లి చంటి పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎస్ కే బాజీ. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల లాలయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య . డివిజన్ అధ్యక్షులు తలుపులు వెంకటేశ్వర్లు మాగం ప్రసాద్ అంబర్పేట రామారావు బండారు నరసింహారావు ఆదిమూలం శ్రీనివాస్ బుల్లెదు రాజేందర్ మైలవరం చక్రి. మోదుగు బాబు. కటూకూరి శ్యామారావు కోన నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు



# అయోధ్య శ్రీరామ అక్షంతలు

## ఇంటింటికి పంచిన భక్తులు



వైరాసూర్యమేజర్ న్యూస్:ఽ వైరా శ్రీ కోదండ రామాలయంకు అయోధ్య నుండి రాములు వారి అక్షంతలు చేరుకున్నాయి. జనవరి ఒకటి నుండి 15 వరకు జట్లుగా విడిపోయి అక్షింతలు పంచె ప్రక్రియలో గురువారం నాడు వార్డు వార్డులో ఇంటింటికి వెళ్లి శ్రీ రాముల వారి అక్షింతలను దేవాలయం ఫోటోను అందించారు దేవాలయంలో భజన చేసి హనుమాన్ చాలీసా జపించిన అనంతరం ఒకరికి ఒకరు అక్షంతలు తీసుకొని వెళ్లి పంచారు మహిళా భక్తులు డ్రెస్ కోడ్ తోశ్రీరామ్ జయ రామ జయ జయ రామ అంటూ బయలుదేరి ఐదో వార్డు 12 వార్డు లో ఈ రోజున ఇంటింటికి అక్షింతలు అందించారు ఇంట్లో అక్షింతలు తయారు చేసిన వాటిలో వీటిని కలిపి పూజా మందిరంలో ఉంచారు. కార్యక్రమం లో కోదండ రామాలయం చెర్మెన్ మిట్టపల్లి సత్యం బాబు రాజలక్ష్మి పర్యవేక్షణలో వజీనేపల్లి సునీత కొప్పురావూరి ఝాన్సీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మిట్టపల్లి మహలక్ష్మి రంగా సుశీల మిట్టపల్లి కృష్ణవేణి హనుమాన్ భక్తులు శ్రీరామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# 58 వ డివిజన్ లో పర్యటించిన మంత్రి తుమ్మల

ఖమ్మం,(సూర్య బ్యూరో)తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాపర్తి నగర్ 58వ డివిజన్ వివేకానంద కాలనీలో ఉన్న తెలంగాణ స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు ( ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు ) స్వగృహానికి విచ్చేసి తేనేటి విందును ఆస్వాదించారు . ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తుపెట్టుకుని ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలో వెన్నంటి ఉండి కాపడుకుంటూ వస్తానన్నారు . స్థానికంగా ఉన్న డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తానని హామీ ఇచ్చారు . వారి స్వగృహానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ కే వి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . గెలిచిన తర్వాత మమ్మల్ని గుర్తించుకుని ప్రత్యేకంగా మా స్వగృహానికి రావడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు , ప్రముఖ వైద్యులు , వివిధ కుల సంఘాల నాయకులు , ప్రజాసంఘాల నాయకులు , మెడికల్ రిప్రజెంట్లు స్థానిక డివిజన్ వాసులు పాల్గొన్నారు .



# ఎమ్మెల్యే రాగమయి మండలంలో పర్యటన

### – చీపి లక్ష్మి ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించారు. చింత గూడెం గ్రామం ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు కౌంటర్లను ఆమె పరిశీలించారు. కౌంటర్ వద్ద ఏర్పాట్లను ఆర్డీవో అశోక్ చక్రవర్తి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కంట కన్నీరు తుడిచి ఆనందం నింపడమే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్షని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేసి తీరుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఆరు గ్యారెంటీల దరఖాస్తులు అధికారులకు సమర్పించాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అధికారులు ఇచ్చే దరఖాస్తు రసీదుని భద్రపరుచుకోవాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సూచించారు. పెనుబల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపు నరసింహారావు తల్లి లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే రాగమయి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, వాల్మీకి కిషోర్, ఏవో ప్రసాద్ రాజు, ఏ ఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఈడ కమలాకర్ రావు, పంది వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా వెంకటేశ్వరరావు, రాజబోయిన కోటేశ్వరావు, బల్లి కాసులు, మల్లెల రాజ, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆక్రమించిన పట్టా భూమిని ఇప్పించండి

### – చంపుతానని బెదిరిస్తున్న మాటేటి నాగేశ్వరావు, యర్రా గోపీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### – విలేకరుల సమావేశంలో బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)




పట్టా పాస్ బుక్ కలిగిన ఎకరం 13 కుంటల భూమిలో 9 కుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని పెద్దల సమక్షంలో అడిగితే చంపుతానని బెదిరిస్తున్న మాటేటి నాగేశ్వరరావు, యర్రా గోపీలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాసనగర్ కు చెందిన పద్మం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, దంసాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ : 32/అ లో ఎకరం భూమి, సర్వే నెంబర్ : 32/ఇ/1లో 13కుంటలు భూమి మొత్తం కలిపి ఎకరం 13కుంటల వ్యవసాయ భూమిని యర్రా శైలజ, భర్త యర్రా గోపి వద్ద నుండి నా భార్య పద్మం రమాదేవి పేరుమీద కొనుగోలు చేసి 6526/2015లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపాడు. భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు నా వద్దనే ఉన్నాయన్నారు. నా చిన్న కుమార్తె వివాహము నిమిత్తం సదురు భూమిని విక్రయించదలచి సర్వే చేయించగా సదరు భూమి ఎకరం 13 కుంటలకు గాను ఎకరం 4 కుంటల భూమి మాత్రమే ఉన్నదని సర్వేయర్ రిపోర్టు ఇచ్చాడన్నాడు. మిగతా 9 కుంటల భూమి ఆక్రమణలో ఉందని తెలిపారు. పెద్ద మనుషుల సమక్షంలో అడిగితే యర్రా గోపి ప్రోద్బలంతో మాటేటి నాగేశ్వరరావు చంపుతానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లకు కూడా ఫిర్యాదు చేశానని, సదరు భూపత్రాలు పరిశీలించి, సర్వే నిర్వహించి, మా భూమిని మాకు అప్పగించి, చంపుతానని బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు వేడుకున్నాడు.

# వారసత్వ పట్టాదార్ పాస్ పుస్తకాల సమస్యలు పరిష్కరించండి

### –సానుకూలంగా స్పందించిన ఆర్డీవో

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



అభయహస్తం ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఎనిమిదవ రోజు పెనుబల్లి మండలంలో కొనసాగింది. ఎనిమిదవ రోజు పెనుపల్లి, వియ్యం బంజర, కొండ్రుపాడు, చింతగూడెం గ్రామాలలో లబ్ధిదారుల నుండి అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు. గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులను అందించేదుకు బారులు తీరారు. మండలంలో గత ఎనిమిది రోజులుగా అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. ఆర్డీవో అశోక చక్రవర్తి కౌంటర్లను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలకు, వారసత్వ పట్టాదార్ పాస్ పుస్తకాల సమస్యలపై కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక రైతులు ఆర్డీవో అశోక చక్రవర్తి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సత్వరమే సమస్యను పరిష్కరించాల్సిందిగా తాసిల్దార్ గంట ప్రతాప్ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంటా ప్రతాప్, గ్రామ సర్పంచ్ తావు నాయక్, కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామానగరంలో రక్తదానం

### –డా.మట్టా జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని రామా నగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుడా. మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులుకొండా జయరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రక్తధాన శిబిరాన్ని గ్రామ పెద్దలు దండు హుస్సేన్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువభారత్ శక్తి గ్రామ ఇంచార్జి కొత్తపల్లి రాజకుమార్ ,గ్రామ కాంగ్రెస్ నాయకులుబొందల రాంబాబు,దండు హుస్సేన్,నేరేటి అశోక్,పెంకె హరీష్,ముళ్లగిరి వెంకటరత్నం,నల్లబెల్లి సురేష్ , గుడిమెట్ల రామారావు,ఒంటెద్దు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పామయిల్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా చేయండి...తుమ్మల



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని పూర్తి చేయాలని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరావు అది , కారులకు,గోగ్రీజ్ కంపెనీ యాజమాన్యానికి చూసించారు. మండలంలోని గుబ్బగుర్తి రెవిన్యూ ప్రాంతంలోని అంజనాపురం గ్రామ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ స్థలాన్ని మంత్రి తుమ్మల గురువారం సందర్శించి పలు సూచలనలు చేశారు.చుట్టుపక్కల మండలాల్లో పామాయిల్ తోటలు సాగుచేస్తున్నారని 9నెలలలోపు పూర్తి చేసి ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా అక్కడికి చేసురుకున్న బాధిత రైతులు వారి బ్యాలెను మంత్రికి వివరించారు.ఒక ఎకరానికి 27లక్షలు ఇస్తానని ఒప్పందమై కేవలం 20 లక్షలు మాత్రమే చెల్లించి ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన తెలిపారు.స్పందించిన మంత్రి తుమ్మల సంబంధిత అధికారులతో తోరగా పరిష్కరించాలని అన్నారు. మంత్రి వెంట వైరా నియోజకవర్గ ఎం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్,ఎంపిపి గోసు.మధు,బొర్రారాజశేఖర్,నాయకులు సూరంపల్లి.రామారావు,నారాయణరావు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ

### –ప్రజాపాలనలో పేదలకు అభయ హస్తం

### –లబ్ధిదారులతో కాంగ్రెస్ నేతల దరఖాస్తులు..

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :–





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో పేదలకు అభయహస్తం అందిస్తుందని పిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు,కాంగ్రెస్ మండల నాయకుడు గుడిపూడి బుచ్చయ్య యూత్ అధ్యక్షుడు తోటమల్ల ఉదయ్ గ్రామ ఉపాధ్యక్షుడు గంట వెంకట్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంట కృష్ణ, లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం వెంకటాపురం లో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు 6గ్యారంటీల పథకాలపై అవగాహన కల్పించి వారితో దరఖాస్తులను చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మెంబర్ కటారి నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ గంజాయి స్మగ్లర్స్



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలం లోని రేగళ్ల క్రాస్ రోడ్ వద్ద గురువారం రోజు ఉదయం ఎస్సై సంతోష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రాజస్థాన్ కు చెందిన లారీ ఆగకుండా వెళ్లేందుకు ప్రయత్నించడంతో లారీని ఆపి ఎస్సై తన సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా కంటైనర్ లో పుష్ప సినిమా తరహా సెట్టింగ్ ను ఏర్పాటు చేసి అందులో గంజాయి పెట్టి ఉండడాన్ని చూసి అవ్వక్కయిన పోలీసులు నిందితులను అదుపులోకితీసుకున్నారు.గురువారం రోజు సాయంత్రం కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు తెలిపిన వివరాల ప్రకారం సుందర్ రావ్ లారీ డ్రైవర్ కం ఓనర్, మరియు క్లీనర్ సురేష్, ఇద్దరూ కలిసి డిసెంబర్ 22వ తేదీన మూంగ్ దాల్ లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రి బయలుదేరి 28వ తేదీ నాడు సాయంత్రం 6 గంటల సమయంలో రాజమండ్రి నందు అన్లోడ్ చేసి ఆ తరువాత రాజస్థాన్ కు చెందిన ఓం ప్రకాష్ అనే వ్యక్తి గంజాయిని రాజస్థాన్ కు తీసుకు వస్తే భారీ మొత్తంలో నగదు ఇస్తాను అక్కడేరెండు రోజులు ఉండి గంజాయిని తీసుకురమ్మని చెప్పడంతో ఈనెల మూడో తేదీన ఓం ప్రకాష్ కి ఫోన్ చేయగా చింతూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు వారి వద్దకు వచ్చి లారీని అటవీ ప్రాంతం లోపలికి తీసుకువెళ్లి గంజాయిని ఎవరికి కనపడకుండా వారు ముందుగా ఏర్పరచుకున్న సెటప్ లో 6 క్వింటాల 50కేజీల గంజాయిని 8 లక్షల రూపాయలకు కొనుగోలు చేసుకుని ఈనెల మూడో తేదీన రాత్రి 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి వస్తుండగా గురువారం రోజు ఉదయం 9 గంటల సమయంలో పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గంజాయి విలువ సుమారు ఒక కోటి 62 లక్షల 50 వేలు ఉంటుందని డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ తెలిపారు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో గంజాయి తాగే వారు అమ్మేవారు ఎవరైనా కనిపిస్తే తనకు సమాచారం ఇవ్వాలని చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నందుకు ఎస్సైలు సంతోష్, వెంకటేశ్వరరావు లకు అభినందించి రివార్డులను ప్రకటించారు,

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, మండల కోఆర్డినేటర్ ఎస్కె ఖదీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య ఆధ్వర్యంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అనుబంధ సంఘం ఐఎఫ్టియు మండల అధ్యక్షులు గుర్రం పుష్పరాజ్, సహాయ కార్యదర్శి పూణెం నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఊకె రవికుమార్, పెండేకట్ల సత్యం, మోకాళ్ళ అశోక్ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాంకుడోత్ రమేష్, ఈసం పాపారావు, దారా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన గోచికొండ శ్రీదేవి



ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)-స్థానిక 14 వార్డ్ లొ నివశిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంతోష్ కు ఈమధ్యకాలం లొ నోటి క్యాన్సర్ వచ్చి ఆర్థిక ఇబ్బందులలో ఉండగా టి పి సి సి రాష్ట్ర ప్రధాన మహిళ కార్యదర్శి గోచికొండ శ్రీదేవి బియ్యంతో పాటు కొంత నగదును అందజేసింది. సంతోష్ కు భార్య,ఇద్దరు అబ్బాయిలు ఉన్నారని, ఇరువురు కూడా గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన కోరం కనకయ్య కు పని చేశారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ ధమ్మలపాటి వెంకటేశ్వరరావు, టీపీసీసీ మాజీ సభ్యులు జానీ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు,నాయకులుసిరిమల్ల రాజు,బానోత్ అనసూర్య, సత్యవతి, శివాని, సుభద్ర లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )- ంపు జరగనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు ఏ ఊరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భద్రాచలం లో ఉన్న టీఎన్జీవో కార్యాలయం నందు మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. గురువారం జరిగిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడారు.మహా జననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 6 న గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎం ఎస్ ఎఫ్ )జాతీయ మహాసభకు ఆంధ్రప్రదేశ్ లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుమతి నిరాకరించినందుకు నిరసనగా జనవరి 6 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇదే యూనివర్సిటీలో రాజకీయ పార్టీల సమావేశాలకు అనుమతి ఇచ్చిన వైస్ చాన్సలర్ ,మాదిగ విద్యార్థులు నిర్వహిస్తున్న సమావేశానికి మాత్రం అనుమతి నిరాకరించడం అత్యంత బాధాకరం అన్నారు... గతంలో ఆంధ్రా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల సమావేశాలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో ఇన్చార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ, ఎంఎస్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్, జిల్లా కార్యదర్శి కొప్పుల తిరుపతి మాదిగ, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, భార్గవ్ మాదిగ, బలుసు పార్టీ సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ కాలనీ గ్రామసభ ల ను సందర్శించిన ఆర్ డి ఓ జి శిరీష






చుంచుపల్లి, మండలంలో ని అభయ హస్తం ప్రజా పాలన గ్రామసభ ను గురువారం ఆర్ డి ఓ జి శిరీష సందర్శించి పరిశీలించారు .ప్రతి కౌంటర్ ను సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించి కౌంటర్ ఇంచార్జ్ లు రిజిస్టర్ నందు దరఖాస్తులు నమోదు విధానమును పరిశీలనపై సంతృప్తి వ్యక్తం చేశారు.కౌంటర్ ఇంచార్జి ల తో ప్రతి దరఖాస్తు రిజిస్టర్ నందు అన్ని కాలములు నమోదు చేయాలనీ ముఖ్యముగా ఆధార్, రేషన్ కార్డు, పుట్టినతేదీ, సంతకము లు నమోదు చేయాలి అని సూచించారు.తదుపరి హెల్ప్ డెస్క్ పరిశీలించి దరఖాస్తు నింపు విధానమును అనంతరం మెడికల్ కౌంటర్ ను పరిశీలించి ఈ కౌంటర్ నందు గ్రామ సభ శిబిరం ద్వారా 0 నుండి 40 సంవత్సరాల వయస్సు వరకు గల వారికీ వంశ పారంపర్యముగా వచ్చే రక్త హీనత వ్యాధులు ను ప్రత్యేక కిట్ల ద్వారా నిర్ధారించు ప్రక్రియ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట చుంచుపల్లి మండల తహసీల్దార్ టీ కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, కోఆప్షన్ మెంబెర్ వాసిరెడ్డి మురళి, పంచాయతీ కార్యదర్శి బొంతు బాబురావు , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ జీవితం నేటి యువతకు ఆదర్శం: వీ జేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని

-టి.వి.పి.ఎస్ ఆధ్వర్యంలో అంధుల లిపి నిర్మాత లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు

కొత్తగూడెం, సూర్య ( మేజర్ న్యూస్)- గురువారం బస్టాండ్ సమీపాన గల తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పిఎస్) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొదట కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా వీ జేఏసీ చైర్మన్, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ నేడు అందులు సైతం ఐ.ఏ.ఎస్ లుగా, సుప్రీంకోర్టు జడ్జిగా , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా అత్యున్నత స్థాయికి చేరడానికి ఆయన కృషి ఫలితం అని అన్నారు. లూయిస్ బ్రెయిలీ 1809 సం. జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించాడు.అతని తల్లిదండ్రులు మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్ళాడు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషి చేశాడని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని చిన్న చిన్న అవరోధాలను అధిగమిస్తే యువత అన్ని రంగాల్లో రాణించవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీ జేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్, చాంద్ పాషా, కాసిం, శైలజ కళా బాబు రెడ్డి, గట్ల రమేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏ కష్టం వచ్చినా మీకుఅండగా ఉంటాను




**– భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలచిన నన్ను గెలిపించుటకు కష్టపడి పని చేసిన ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులకుఏ కష్టం వచ్చినానేరుగా నన్ను కలవ వచ్చునని, ఎప్పుడు మీకు అండగా ఉంటానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హామీనిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ట్రేడ్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చుక్క సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశమునకు ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న తన విజయాన్ని ఆకాంక్షిస్తూ తన గెలుపే లక్ష్యముగా పనిచేసిన ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను శాలువా కప్పి ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతిరావు, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, జాయింట్ సెక్రటరీ రత్నం రజనీకాంత్, నాయకులు పెద్దినేని శ్రీనివాస్, రహీం, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదదర్శి ఆకుల వెంకట్, కోశాధికారి మాసినేని భాను, నాగేంద్ర ,రౌతుల శ్రీరామ్, మహిళా మండల అధ్యక్షురాలు జాస్తిక్ గంగా భారతి ,మహిళా జాయింట్ సెక్రెటరీ పిట్టల లక్ష్మీకాంతం, విజయలక్ష్మి, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జారే పర్యటనను విజయవంతం చేయండి - మాలోత్ భోజ్య నాయక్



చంద్రుగొండ , సూర్య ( మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామం మెయిన్ సెంటర్ లో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఉదయం 10 గంటలకు షాపింగ్ మాల్ ఓపెనింగ్ ఆ తరువాత 11 గంటలకు వెంకటయ్యతండ గ్రామ పాలన 11:30 గంటలకు బెండలపాడు గ్రామ పాలన సదస్సు 12 గంటలకు దామచర్ల గ్రామ పాలన సదస్సు 1 గంటలకు అయ్యన్న పాలెం చర్చిలో చాపల మడుగు లక్ష్మణ్ తనయుడు పాథర్ గా నియమించడం కార్యక్రమంలో పాల్గొంటారని నాయకులు మాలోత్ భోజ్య నాయక్ గురువారం పేర్కొన్నారు .అదే విధంగా మధ్యాహ్నం 2 గంటలకు ఉత్తర పండు కాలనీ 2:30 వెంకటాపురం మధ్యాహ్నం 3 గంటలకు వెంగళరావు కాలనీ 3:30 గంటలకు అన్నారం తండ 4 గంటలకు గనుగపాడు 4:30 గంటలకు సీతాయిగూడెం పాల్గొంటారు ఈ కార్యక్రమానికి చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**– దేవాలయమునకు ఫ్రిడ్జ్ వితరణ**

**– ఈ నెల 6వ తేదీ నుండి దేవాలయంలో పవిత్రోత్సవములు**




పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం–జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో సువర్ణపుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి హరతి, మంత్రపుష్పం, నివేదన చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహిపతి రామలింగం, సభ్యులు సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, గంధం వెంగళరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఖమ్మంజిల్లా, రామకృష్ణపురం గ్రామం వాస్తవ్యులు దేవాలయమునకు సుమారు రూ.25,000/– ల విలువ గల వాటర్ ఫ్రిజ్‌ను వితరణగా అందచేశారు. పూజల అనంతరం వీరికి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేశారు.

**– ఈ నెల 6 నుండి దేవాలయంలో పవిత్రోత్సవములు**

దేవాలయ ప్రవిత్రత కోసం, భక్తుల శ్రేయస్సు కోసం శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడిలో) ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు 3 రోజుల పాటు పవిత్రోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించనున్నారు.



# యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి.

టేకులపల్లి, సూర్య (మెజర్‌న్యూస్) – ఈనెల 7వ తేదీ చర్లలో జరిగే యుటిఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. గురువారం టిఎస్ యుటి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఆహ్వాన పత్రికలను టేకులపల్లి మండలంలోని సులానగర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల బాధ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. కె .వెంకటేశ్వర్లు, నరసింహ, లక్ష్మణ్, వరలక్ష్మి, అమృత, సిహెచ్.నర్సింహారావు, మల్లేష్, కృష్ణవేణి, మురళీధర్ మంగిలాల్, స్థానిక ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# పారబట్టిన ప్రధానోపాధ్యాయులు..



**– శ్రమదానంతో స్వచ్ఛత..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు–విద్యార్థులు శ్రమదానంతో పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశుభ్రం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారం తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. పాఠశాల ఆవరణ మొత్తం ఆకర్షణీయమైన మొక్కలను నాటేందుకు పారతో మట్టి పని ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరావు చేసి ఆదర్శంగా నిలిచారు. ఉద్యోగం రిత్య ఎంత పదవిలో ఉన్న సొంత పనిని చేయటంలో ఉన్న ఆనందం మరి ఎందులో ఉండదన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నివసించే గృహమైన మన ఉద్యోగం చేసే కార్యాలయమైన పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యాదాల జమలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో రేషన్‌కార్డు దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వాలి



**– రేషన్‌కార్డులు లేని అర్హులకు ఆరు గ్యారెంటీలను వర్తింప చేయాలి.....**
**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు..**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర సర్కార్ నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే రేషన్ కార్డులు లేని అర్హులకు కూడ ఆరు గ్యారెంటీలను వర్తింపచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం పట్టణంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బి.నాగలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పరిపాలనలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, వందలాదిమంది రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులలో రేషన్‌కార్డు జిరాక్స్ కాపీ లేదా నంబరు అడగడంతో రేషన్ కార్డు లేని అర్హులు ఏమి రాయాలో తెలియనటువంటి పరిస్థితులలో ఉన్నారని, రేషన్‌కార్డు లేని అర్హులకు కూడ 6 గ్యారంటీల ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయో లేదో అని ప్రజలు అయోమయంలో ఉన్నారని, కనుక గ్రామసభల్లోనే రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల నుంచి అధికారులు స్వీకరించి న దరఖాస్తులకు ప్రత్యేకమైన ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. అలాగే దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు అధికారులు తిరుగు రసీదు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పొగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విద్యార్థులు ప్రజలు





**–ముర్రేడు వాగును డంపింగ్ యార్డ్ గా మార్చి నిప్పు పెడుతున్న వైనం**
**–పట్టించుకోని అధికారులు పాలకవర్గం**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలం లోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో ముర్రేడు వాగునే డంపింగ్ యార్డ్ గా మార్చుకొని గ్రామంలో సేకరించిన చెత్త అంతా తీసుకువచ్చి వాగులో పడేసి నిప్పు పెడుతూ ఉండటంతో చుట్టూ కళాశాలలు స్కూళ్లు జనావాసాలు ఉండటంతో ఆ పొగతో రోజు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.ఇదే విషయంపై సోషల్ మీడియాలో ఆ గ్రామపంచాయతీకి చెందిన కొందరు యువకులు మెసేజ్లు పెట్టినా గానీ ఎలాంటి స్పందన లేకుండా అలానే చేస్తూ ఉన్నారు కళాశాలలు స్కూళ్ల యజమానులు కూడా పలుమార్లు చెప్పిన పట్టించుకోకుండా అలానే నిప్పు పెట్టి తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారని శ్రీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెట్టి పట్టించుకోకుండా తనకు ఏమీ తెలియదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు ఇలానే నిప్పు పెడుతూ ఉండటంతో చుట్టుపక్కల జనాలకు విద్యార్థులకు శ్వాస కోస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉండటంతో మండల అధికారులు శ్రీనగర్ పంచాయతీ మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు లేకపోతే విద్యా సంస్థల యజమానులు చుట్టుపక్కల ప్రజలు అందరూ కలిసి కలెక్టర్ గారికి వినతి చేయనున్నట్టు గ్రామస్తులు తెలిపారు.

# కిన్నెరసాని లో ఘనంగా క్రీడా ఉత్సవాలు ప్రారంభం







పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రాంగణంలో గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాలల రాష్ట్రస్థాయి బాల బాలికల, క్రీడా పోటీలు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఐఏస్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్ జైన్, ఐఏఎస్ క్రీడలను ప్రారంభించారు .మొదటగా ఆరు జోన్ల నుండి విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలోపాల్గొన్నారు. 1). వాలీబాల్,2). కబడ్డీ,3). ఖో ఖో,4). ఆర్చరీ,5). అథ్లెటిక్స్ క్రీడలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో. గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పీ. మణెమ్మ, ఏ సి ఎం ఓ. టి. రమణయ్య, జి సి డి ఓ. పీ. అలివేలుమంగతాయారు, ఏఎస్ఓ. బొల్లి గోపాలరావు, ఏ ఎస్ ఓ లు. వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రు,ఏటీడీవోలు. చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపా దేవి, ప్రధానోపాధ్యాయులు. చందు, బుచ్చి రాములు, బద్రు, నామ, నాగమణి, వీరమ్మ, శారదా, భద్రమ్మ, సామ్రాజ్యం, చంద్రకళ , సంక్షేమ అధికారులు పవన్, రాంబాబు, కబీర్, ద్వారక మొదలగు వారు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి





గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని గుండాల సర్పంచ్ కోరం సీతారాములు సూచించారు. గురువారం మండల కేంద్రంలో అభయ హస్తం ఆరు గ్యారెంటీ ల ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగా, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీఓ వలి హజరత్, డిప్యూటీ తహసిల్దార్ రజని, గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, వార్డు మెంబర్ బత్తిని సారంగపాణి, గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, అనిల్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో సుజాతనగర్ గ్రామపంచాయతీలో గురువారం వరకు 1602 దరఖాస్తులు, నాయకులగూడెంలో 623, రాఘవాపురం గ్రామపంచాయతీలలో 441 దరఖాస్తులు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ రాజు,మండల ప్రత్యేక అధికారి త్రినాథ్‌బాబు, తాహసిల్దార్, ఎంపీడీవో, ఏఈపిఆర్, టీంలీడర్లు, టీం సభ్యులు, సుజాతనగర్, నాయకులగూడెం, రాఘవాపూరం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంకంపాలెం లో గ్రామసభ రిజిస్టర్లు పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు మంజూరు చేసే క్రమంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం మండలంలో గత మూడు రోజులకు జరుగుతున్న విషయం తెలిసిందే కాగా మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి గ్రామసభ రిజిస్టర్లు పరిశీలించారు ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణలో లోపాలు లేకుండా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వర్తించాలని అధికారులకు సూచించారు ఈ క్రమంలోనే దరఖాస్తులు పూర్తిచేసే క్రమంలో లోపాలు లేకుండా ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని తెలపాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి ఆర్ సిహెచ్ నాగేశ్వరరావు,స్థానిక సర్పంచ్ కాక అనూష భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడే వెంకట్రావు, కాకా వెంకటేశ్వరరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జారే పర్యటనలో కాంగ్రెస్‌లో అసంతృప్తి

**- ప్రజాపాలన కార్యక్రమంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే**
**- పాత, కొత్త కాంగ్రెస్ నాయకుల మధ్య పొసగని సఖ్యత**





ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో పాత, కొత్త కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో ఆది నుండి కాంగ్రెస్‌ను నమ్ముకొని పనిచేసిన నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. గురువారం మండలపరిధిలోని సీతారాంపురం, ములకలపల్లి మూకమామిడి, జగన్నాధపురం, సీతాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కౌంటర్లను ఎమ్మెల్యే జారే పరిశీలించారు. సదరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలనలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి ఈ పథకం నిర్వహణపై ప్రజలకు అర్దమయ్యే విధంగా వివరించడమే కాకుండా తెలియని వారికి అర్దమయ్యే విధంగా చెప్పాలని సూచించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే జారే పర్యటనను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని పాత, కొత్త కాంగ్రెస్ నాయకుల మధ్య అంతర్గత విబేదాలు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గీయులుగా కొనసాగిన నాయకులు ఆయనతో పాటే కాంగ్రెస్‌లో చేరడంతో పాటు పార్టీలో పెత్తనం చెలాయిస్తూ ఆది నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేయడమే కాకుండా ఎమ్మెల్యే జారేను గెలిపించుకున్నామని పాత కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అయితే ఎమ్మెల్యే పర్యటనను పురస్కరించుకొని గ్రామాల్లో కాంగ్రెస్ కోసం పనిచేసిన పాత కాంగ్రెస్ నాయకులను కొత్త కాంగ్రెస్ నాయకులు దగ్గరకు కూడా రానివ్వడం లేదని మొదటి నుండి చివరి వరకు కొత్త నాయకులే వెంట ఉంటున్నారని ఎమ్మెల్యేకు ఏ విషయం చెప్పాలన్న తమను ఆయన దగ్గరకు కూడా వెళ్లనియ్యకుండా అడ్డుపడుతున్నారని వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళదమన్న కొత్త నాయకులు మాత్రం తమకున్న ఆర్థిక, రాజకీయ బలంతో విషయాలను చెప్పుకోనివ్వకపోడం విచారకరమని వ్యాఖ్యనిస్తున్నారు. ఏదిఏమైనా పాత, కొత్త నాయకుల మధ్య తలెత్తిన విబేదాలను ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తమకు కూడా ఎమ్మెల్యేతో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత.





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మనుబోతుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రజాపాలనలో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ ల స్కీములను ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామమైన మనుబోతులపాడు వంటిగ్రామాలకు తప్పనిసరిగా ప్రభుత్వం అందించే ప్రతి స్కీము మీ అందరికీ వర్తించేలా కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యులు మరియు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు నాయకులు అండగా ఉంటారని ఆమె ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం మాజీ సర్పంచ్ పోడియం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొబ్బల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు





భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో రంగ రంగ వైభవంగా కొనసాగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలనేపథ్యంలో గురువారం కల్పవృక్ష వాహనంపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ గోకులరామంలోని వన విహార మండపంలో కన్నుల పండుగగా జరుగుతున్న విలాసోత్సవం ను భక్తులు కనులారా చూసి తరించారు. ప్రధాన ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయుధ్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ద్వానాల మధ్య సీతా లక్ష్మణ సమేత రామచంద్రమూర్తిని కల్ప వృక్ష వాహనంపై వెంకటేశ్వర స్వామి వారి అలంకరణలో ఊరేగింపుగా వనవిహార మండపంలో వేంచేపు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. పారిశ్రామిక వేత్త హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తనివి తీర కనులారా చూశారు. విలాసోత్సవం సందర్భంగా శ్రీరామ నాట్యాలయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భక్త రామదాసు కీర్తనలకు అభినయుంచిన కూచిపూడి, భరతనాట్యం శాస్త్రీయ నృత్యం భక్తులను ఆకట్టుకుంది.

## ఘనంగా ఏడుగురు ఆర్సీఎం క్రైస్తవ గురువుల పట్టాభిషేకం



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచలోని ఆరోగ్య మాత పుణ్యక్షేత్రంలో జీసస్ పార్కులో ఏడుగురు నూతన గురువుల పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఫాదర్ కాంపల్లి జోసెఫ్, ఫాదర్ ఇంటూరి సునీల్, ఫాదర్ చాపలమడుగు లూకాస్, నందిగామ జోసఫ్‌మరియా, ఫాదర్ వీరపోగు జ్యన్నిస్, ఫాదర్ చౌటపల్లి మనోజ్, ఫాదర్ బళ్లారపు సుభాష్ లా ఉరుపట్టాభిషేకం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఖమ్మం పీఠాధిపతులు కొత్తగూడెం ప్రావిన్షియల్, ఆంధ్ర, తెలంగాణ ఫాదర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము పాల్వంచ గురువు జయరాజు, పాల్వంచ పుణ్యక్షేత్ర సంఘపెద్దలు, మరియదళం, సభ్యులు సంఘస్తులు, నూతన గురువుల తల్లిదండ్రులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణను సద్వినియోగం చేసుకోవాలి



**– సర్పంచ్ పోడియం సుజాత**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన ప్రజాపాలన అభయ హస్తం అరు గ్యారంటీల పథకాలు అమలులో భాగంగా ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీలు ప్రజలలంత ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పోడియం సుజాత కోరారు. గురువారం మండలంలోని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ పోడియం సుజాత ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించి ఈ ప్రజా పాలన గ్రామసభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు జరుగుతున్న గ్రామసభకు చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని బి.సులోచన హాజరై అన్ని కౌంటర్లను పరిశీలించారు. దరఖాస్తు స్వీకరణ 06 కౌంటర్లు, హెల్ప్ డెస్క్ 04 కౌంటర్లు, మెడికల్ కౌంటర్ 02 అన్ని కౌంటర్లను పరిశీలించి తగుసూచనలు చేసి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాధావత్ శాంతి , వైస్ ఎంపీపీ వట్టికొండ మల్లికార్జునరావు, స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, ఉపా సర్పంచ్ స్రవంతి, వార్డ్ సభ్యులు ఉపేంద్ర, విజయకుమారి, బాలమురళి కృష్ణ, కాంతమ్మ, హరిసింఘ్, సూర్యనారాయణ, లఘుపతి, అనసురియ, కో ఆప్షన్ సభ్యులు రాజు, రమాదేవి, పంచాయితీ కార్యదర్శి జ్యోతి, పాష, హనుమంతు, వసంత, ఎపిఓ రఘుపతి, వివో పద్మ, జల విజయ, ఎ.విజయ, క్రాంతి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, రవీందర్, రాజేశ్వరి, స్వప్న, సామ్రాట్, లక్ష్మణ్, అనిల్, సుబ్బారెడ్డి, బిక్షపతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తి కోటేశ్వరరావు

## -వివిధ పార్టీల నాయకులు వెల్లడి



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

కోటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో సైద్ధాంతిక నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తి అని సిపిఐ(ఎంఎల్- న్యూడెమోక్రసీ) రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు, ఎన్డీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తీగల బంజర గ్రామంలో సిపిఐ(ఎంఎల్-న్యూడెమోక్రసీ) సీనియర్ నేత ముత్తనబోయిన కోటేశ్వరరావు సంస్మరణ సభ గురువారం ఆపార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి ఖాసిం అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, సీపీఐ, సీపీఎం జిల్లా నాయకులు యర్రా బాబు, బొంతు రాంబాబు అఫ్ రాష్ట్ర నాయకులు తిర్మల్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన అధ్యక్షురాలు ఝాన్సీ పాల్గొని ప్రసంగిస్తూ మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా తయారైందని మైనార్టీలు, మేధావులు, కవులు రైతులపైన బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తుందని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజల మౌలిక వసతుల్లో మార్పు రాలేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయి తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ప్రభుత్వాలు సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజల స్థితిగతులు మారడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం హామీ మేరకు మహిళల ప్రయాణానికి సరిపడినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకుడు లాల్ మియ్య, అఫ్ జిల్లా కన్వీనర్ స్వర్ణ సుబ్బారావు, నూనావత్ శ్రీను, టీడీపి మండల అధ్యక్షుడు తాత సుధాకర్, ఎన్డీ జిల్లా నాయకుడు గిరి. సబ్ డివిజన్ నాయకులు ఇస్లావత్ కృష్ణ గుగులోతు బాబు, ఆంగోతు భాష, రొంటే గంగయ్య, మంగపతి రావు, పఠాన్ ఖాసిం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తి కోటేశ్వరరావు...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)....**

ముత్తనబోయిన.కోటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో సైద్ధాంతిక నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తి ఎందరికో స్ఫూర్తిదాయకమని సిపిఐ(ఎంఎల్-న్యూడెమోక్రసీ) రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు,ఎన్డీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.మండల పరిధిలోని తీగల బంజర గ్రామంలో సిపిఐ(ఎంఎల్-న్యూడెమోక్రసీ) సీనియర్ నేత కోటేశ్వరరావు సంస్మరణ సభ గురువారం ఆపార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి ఖాసిం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో సీపీఐ, సీపీఎం జిల్లా నాయకులు యర్రా బాబు, బొంతు రాంబాబు అఫ్ రాష్ట్ర నాయకులు తిరుమలరావు, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన అధ్యక్షురాలు ఝాన్సీ పాల్గొని ప్రసంగిస్తూ మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా తయారైందని మైనార్టీలు, మేధావులు, కవులు రైతులపైన బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తుందని ఆరోపించారు.ముత్తనబోయినకొటేశ్వరావు ఎటువంటి స్వార్ధం లేని నిస్వార్థ రాజకీయంగా పనిచేశారని ఎంతోమందికి ఆదర్శ వ్యక్తిగా మిగిలారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయి తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ప్రభుత్వాలు సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజల స్థితిగతులు మారడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం హామీ మేరకు మహిళల ప్రయాణానికి సరిపడినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.సభాకార్యక్రమానికి ముందుగా కొటేశ్వరావు చిత్రపటానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎర్ర.బాబు, సూరంపల్లి. రామా రావు,ఎంపిపిగోసు.మధు,తాత. సుధాకర్ రావు,నాయకులు పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకుడు లాల్ మియ్య, అఫ్ జిల్లా కన్వీనర్ స్వర్ణ సుబ్బారావు, టీడీపి మండల అధ్యక్షుడు తాత సుధాకర్, ఎన్డీ జిల్లా నాయకుడు గిరి. సబ్ డివిజన్ నాయకులు ఇస్లావత్ కృష్ణ గుగులోతు బాబు, ఆంగోతు భాష, రెంట గంగయ్య, మంగప తిరావు, పఠాన్ ఖాసిం ఖాన్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయు పూలే 193వ జయంతి వేడుకలు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

సావిత్రిబాయు పూలే 193వ జయంతి వేడుకలను భారతీయ ఓబీసీ సమాఖ్య ఆధ్వర్యంలో గణంగా నిర్వహించారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో ఓబీసీ సమాఖ్య చీఫ్ సలహాదారులు దునుకు.వేలాద్రి అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేలాద్రి మాట్లాడుతూ.. మహారాష్ట్ర%శీ% లోని నైగవ్ గ్రామంలో పుట్టిన ఆమె విద్యార్థి దశలోనే ఎన్నో గొప్ప ఆలోచన చేసిందన్నారు.10 ఏళ్ల వయస్సులో పూలేతో జరిగిన వివాహం అనంతరం అణగారిన విద్యార్థుల కోసం పాఠశాలలు నిర్మించారని,శిశుహత్యాల నిషేధ గృహాలు ఏర్పాటు చేసి చైతన్యం తెచ్చిన గొప్ప తొలిమహిళ ఉపాధ్యాయురాలుగా నియమిథులైనారని తెలిపారు. మహిళలకు సేవలు చేస్తూ హక్కులు,జీవన గౌరవం సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తూ కరువు సమయంలో హాస్టల్స్ ఏర్పాటు చేసి భోజన వసతులు కల్పించారని తెలిపారు.రైతులకోసం రాత్రి వేళల్లో పాఠశాల నడుపుతూ,వ్యాధి గ్రస్తులకు సేవ చేసిన గొప్ప మనసున్న వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక కర్త డా,, బోయినపల్లి .శ్రీను,అల్లూరి.హనుమయ్య,అంగిరిక.ఆదినారాయణ,చెల్లా.లక్ష్మీ నారాయణ,వెంకటేష్,వింజం. వెంకయ్య పాల్గొన్నారు.

# యుటియఫ్ క్యాలండర్ ఆవిష్కరించిన

## -ఎంపిడివొ కరుణాకర్ రెడ్డి.

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మండల టి యస్ యు టి యఫ్ వైరా మండల శాఖ ఆధ్వర్యంలో నూతన వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారము బాలికల ఉన్నత పాఠశాల వైరా నందు జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి మరియు వైరా మున్సిపల్ కమీషనర్ కరుణాకర్ రెడ్డి హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు అనంతరం మాట్లాడుతూ సంఘం అబివృద్ధి తో పాటు విద్యార్థులు , ఉపాధ్యాయుల మరియు సమాజ శ్రేయస్ కొరకు నిరంతరం కృషి చేస్తారని అభినందిస్తూ ఈ వోరవడి కొనసాగించాలని కోరారు, ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షుడు బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి డి రామకృష్ణ, సైదులు, భారతి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ వెంకట మల్లేశ్వరి , జిల్లా కార్యదర్శి ఎ సుధాకర్, కోశాధికారి జి రామక్రిష్ణ, కె సరస్వతి, బి వెంకట రామా దేవి,, వి రామలక్ష్మి, , యం.డి సమ్రీన్ , బి రోజ్ మేరీ, చైతన్య భారతి, సుశీల, జరీనా, నరేష్ కుమార్, యెహన్,భాస్కర్ రావు, వెంకటేశ్వరరావు, సీతారామ రావు, సర్వర్ బాబు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

# విజయలో ముగిసిన వర్క్ షాప్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

తనికెళ్ల,అమ్మపాలెం గ్రామాల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళా శాలలో తృతీయ సమత్సరం చదువుతున్నవిద్యార్థులకు గత మూడురోజులుగా పలు అంశాలపై నిర్వహించిన వర్క్ షాప్ గురువారంతో ముగిసింది.ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్స్ విభాగపతి డా,,ఆయెషా తరుణం ఆధ్వర్యంలో కార్పొరేట్,ఈకో సిస్టం,లీడర్షిప్ కాంపిటెన్సీ అనే అంశంపై నిర్వహించారు.వర్క షాప్,విజన్ మరియు ఇన్ఫ్లూ యెన్స్ ,స్కిల్స్,టీమ్స్ సక్సెస్ సూత్రాలపై ప్రముఖ మోటివేషన్,థింకింగ్ విజన్ పై జే సి ఐ సర్టిఫైడ్ చెల్లా.ప్రవీణ్,ఏ.జవహర్ బాబు,విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉద్యోగ అవకాశాలు కల్పనలో ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడతాయని ఆయెషా అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను,ట్రైనర్స్ ని అభినందహించి సర్టిఫికేట్ లు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చిన్నయ్య,ఎకడమిక్ డీన్ డా,,శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

# పైడిపల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైడిపల్లి సత్యనారాయణ మాతృమూర్తి పైడిపల్లి అరుణ ఇటీవల మృతి చెందడంతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం మండలంలోని కలకోట గ్రామంలో సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి పైడిపల్లి అరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, ఖమ్మం కార్పొరేటర్ పైడిపల్లి రోహిణిల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పైడిపల్లి అరుణకు నివాళ్ళు అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ నాగండ్ల కోటి, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, యువజన నాయకుడు దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి హరికృష్ణ, చావా హనుమంతరావు, సిరిపురపు సుదర్శన్, మోరంపుడి సాయి, రాము తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఒలంపియాడ్ పరీక్షల్లో 148 మంది విద్యార్థులు ప్రతిభ





ఖమ్మం, (సూర్య బ్యూరో)
జనవరి 4 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా స్థానిక మామి ళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో 148 మంది విద్యార్థులు త మ ప్రతిభను చాటి విజయం సాధించారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక సబ్జెక్టులో నైపు ణ్యం ఉంటుందని దానిని విద్యార్థి సాధన చేసినప్పుడే అది బయట పడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి వారిలో ఉన్న తెలివితేటలను చూపించాలని పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ రామ్, ప్రైమరీ ఇంచార్జి సుకన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గీత, ఒలంపియాడ్ ఇంచార్జి మానస, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్.ఓ సి మంజూరు చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, (సూర్య బ్యూరో)
కిడ్నీ, లివర్ వ్యాధితో బాధ పడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తిరమలాయపాలెం దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన దేరంగుల పద్మకు సంబందించిన బంధువులు రాష్ట్ర వ్యవసాయ,చేనేత,మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను సంప్రదించగా సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్.ఓ.సి ద్వారా ఒక లక్షా యాభై వేల రూపా యలు మంజూరు చేయించి అట్టి చెక్కును బాధితులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి,చావా నారా యణరావు,రావూరి సైదుబాబు,మందడపు మనోహర్ పాల్గొన్నారు.

## రూరల్ ఎస్సై సురేష్ ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్
ఖమ్మం రూరల్ మండల పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటకృష్ణ బదిలీ పై నూతనంగా వచ్చిన ఎస్సై సురేష్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి బుక్కే, శాలువాతో సన్మానించారు, మండల నాయకులను పరిచయం చేస్తూ మండల విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ ఎన్.పి.చారి శివ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం పథకంలో ఆరు గ్యారంటీ లను సద్వినియోగం చేసుకోవాలి

– వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





ఖమ్మం, (సూర్య బ్యూరో)
అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలోని 49వ డివిజన్ రామాలయం వద్ద నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది ప్రజా ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు. 28 డిసెంబర్ నుండి జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, దరఖాస్తుల స్వీకరణ చేస్తామని, ప్రజాపాలన సభ రోజున వీలుకాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తమ దరఖాస్తును జనవరి 6 లోపు తమ తమ గ్రామపంచాయితి కార్యాలయాలు, వార్డు కార్యాల యాల్లో అధికారులకు అందజేయాలని మంత్రి అన్నారు. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో, గుర్తించబడిన కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షల పరిమితిని, పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంటింటికి వస్తాయని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ సంపద అట్టడుగు వర్గాలకు అందించేందుకు ప్రజాపాలన చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు సమర్పణకు వచ్చిన ప్రజలతో, ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పట్టణ ఏసీపీ హరికృష్ణ, స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..





ఖమ్మం సూర్య ప్రతినిధి...
రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ సర్పంచ్ కాం పాటి లలిత మాతృమూర్తి శ్రీమతి సంగపొంగు ఎల్లమ్మ(85) ఇటీవలే మృతి చెందారు. గురువారం పువ్వాడ ఉదయ్ నగర్ లోని వారి నివా సంకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పువ్వాడ ఉదయ్ నగరంకి వెళ్లి సర్పంచ్ కాంపాటి లలిత, కాంపాటి రవి, నరిస్మింహ లను ఆయన పరామర్శించారు.

కుర్రా భాస్కర్ రావు కు పరామర్శ..

ఇటీవలే కళ్ల శాస్త్ర చికిత్స చేసుకుని విశ్రాంతిలో ఉన్న రఘునాథపాలెం మండల నాయకుడు, మాజీ జడ్పీటీసీ కుర్రా భాస్కర్ రావు ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెళ్లి కలిసి పరామర్శించారు. వేపకుంట్ల గ్రామంలో వారి నివాసంకు వెళ్లి వారిఆరోగ్య పరిస్థితుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, సర్పంచ్ లు మెంటెం రామారావు, దారా శ్యామ్, ప్రదీప్, కార్పొరేటర్ నాగండ్ల కోటి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరు నాయక్, పిన్ని కోటేశ్వర రావు, దేవేందర్, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, మద్దినేని వెంకట రమణ, దేవబక్తుని కిషోర్ బాబు తదితరులు ఉన్నారు.

## నరుకుళ్ళ చిట్టెమ్మకు మువ్వా ఘన నివాళి



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
పట్టణ పరిధిలోని హనుమాన్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరు కుళ్ళ సత్యం మాతృమూర్తి నరుకుళ్ళ చిట్టెమ్మ దశదిన కార్యక్రమం గురువారం జర గింది. ఈ కార్యక్ర మానికి మాజీ డిసిసిబి చైర్మన్ , టి.పి.సి.సి మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు హజరై చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు. మువ్వా వెంట గాదె సురేష్,చల్లగుళ్ళ కిట్టు తదితరులున్నారు.

# హెల్త్ అసిస్టెంట్- ల్యాబ్ టెక్నీషియన్ లతో సమీక్ష సమావేశం





**– మలేరియా అధికారి స్పందన.**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–జిల్లా వైద్య , ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యవేక్షకుల హెల్త్ అసిస్టెంట్ పురుషులు,కార్యకర్తలకు రక్త పరీక్ష ల్యాబ్ టెక్నీషియన్ అందరికి నెల వారి సమీక్షా , సమావేశం నిర్వహించారు. ఇంటిగ్రాడెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాటుఫారం గురించి సమగ్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనిఆమె తెలిపారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ .2024 జనవరి నుండి తప్పకుండ వైద్య ఆరోగ్య శాఖ తరుపున మారుమూల గ్రామాలలో అందిస్తున్న ముఖ్యమైన మలేరియా నిర్మూలన కార్యక్రమం సక్రమంగా నిర్వహించడమే కాకుండ హెచ్ పి పోర్టల్ లో ఆన్లైన్ చెయ్యాలని, ఒక్క మలేరియా మరణం కూడ జరగకుండా అందరు మారుమూల గ్రామాలలో మంచి సేవలు అందించాలని చెప్పడం జరిగినది.మలేరియా నిర్మూలన సహాయ అధికారి మాట్లాడుతూ, 2024 నూతన సంత్సరములో ఉత్సాహంగా అందరం పనిచేసి మారుమూల గ్రామాలలో వైద్యసేవలు అందించాలని దిశనిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి డాక్టర్ స్పందన, జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, ఎస్ యూ ఓ ఎస్ వెంకటేశ్వర్లు, లింగ్యా నాయక్, కుమార్, ఐ డి ఎస్ పి నుండి హరికిషన్, రంజిత్, ఎల్ టీలు ఎబినైజర్, లాలూలాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)– ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో సుజాతనగర్ గ్రామపంచాయతీలో గురువారం వరకు 1602 దరఖాస్తులు, నాయకులగూడెంలో 623 మరియు రాఘవాపురం గ్రామపంచాయతీలలో 441 దరఖాస్తులు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) మధుసూదన్ రాజు,మండల ప్రత్యేక అధికారి త్రినాథ్ బాబు, తాహసిల్దార్, ఎంపీడీవో మరియు ఏఈపిఆర్, టీం లీడర్లు వారి టీం సభ్యులు,సుజాతనగర్, నాయకులగూడెం, రాఘవాపూరం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**

ఇల్లందు మండలం పోలారం గ్రామపంచాయతీలో గత రెండు రోజులుగా జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 6 గ్యారెంటీల పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ కృషి చేస్తున్నారు. అర్హులందరికీ న్యాయం చేయడం కోసం ప్రభుత్వం అధికారుల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ధారావత్ చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు సేవా దృక్పథంతో అందరికీ ఉచితంగా దరఖాస్తులు అందేలా,అదేవిధంగా కృషి చేయాలని కోరారు. ఒకవేళ దరఖాస్తులలో తప్పొప్పులు, సవరణలు,రేషన్ కార్డు లేని వాళ్ళకి ఉచిత ఫారాలను అందించే విధంగా సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలామందికి ఓటు పట్ల అవగాహన కల్పించి, ఓటు హక్కు ఉండి కూడా వినియోగించుకొని అనేక గిరిజన ప్రజలు ఉండడంతో అలాంటి వాళ్ల వివరాలు సేకరించి, 18 సంవత్సరాలు నిండిన వారి దరఖాస్తులను ఆన్లైన్ చేయించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో ఇంకెన్నో చేస్తామని, పోలారం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే మా యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మోడేం.రవి బాదావత్ నరేష్ భూక్య.రమేష్ రమాదేవి మహేష్ వెంకటేష్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యాలు కలుగుతాయి

**– డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యాలు కలుగుతాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ నివాసి స్వర్గీయ బొందిల హరి జ్ఞాపకార్థం ఆయన స్నేహితులు బొందిల హరి మెమోరియల్ క్రికెట్ కప్ ఏర్పాటు చేసి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. సీజన్ – 3 రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా గురువారం నుండి చేపట్టిన క్రికెట్ పోటీలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల వలన వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందన్నారు. లిబొందిల హరిలి చిరస్థాయిగా గుర్తించుకోదగిన వ్యక్తి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్ యర్రంశెట్టి మధు, పెద్దమ్మగుడి డైరెక్టర్ చింతా నాగరాజు, క్రికెట్ పోటీల నిర్వాహకులు ఫరీద్, తంబళ్ళ నాగసత్యం, రెడ్డిమల్ల మణికంఠ, సంతోష్, ఆర్కె, వజ్జల రాము, గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్, సెయింట్ మారిస్ చర్చి పాస్టర్ అనిల్ కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# పెంకు ఫ్యాక్టరీల యజమానులు మెరుగైన రేట్ల ఒప్పందానికి సిద్ధం కావాలి

– సామరస్యపూర్వక ఒప్పందం కాకుంటే ఉద్యమం తప్పదు.

– ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెళ్ళ కృష్ణ.



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలోని పెంకు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల వేతన ఒప్పందం మెరుగైనదిగా ఉండాలని, యజమానులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి మెరుగైన రేట్లను పెంచి ఒప్పందం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ అన్నారు. యజమానులు సానుకూలంగా స్పందించనియెడల న కృష్ణ డిమాండ్ చేశారు. కార్మికుల రేట్ల విషయంలో యజమానులు మొండి వైఖరితో ఉన్నందున చర్చలు విఫలం అయ్యాయని ఆయన అన్నారు.చర్చలు ఫలప్రదం కాకపోవడానికి యజమానుల నిర్లక్ష్య వైఖరి కారణమని దీనిని విడనాడాలని ఆయన అన్నారు.పెంకు పరిశ్రమ కార్మికుల వేతనాల ఒప్పందంపై తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్,యజమానుల మధ్య పూర్ణ టైల్స్ లో చర్చలు జరిగాయి. 2024 సంవత్సరానికి కార్మికులకు కాంట్రాక్టు రేట్లపై 15% పెంచాలని, దినకూలి వేతనం 35 రూపాయలు పెంచాలని యూనియన్ డిమాండ్ చేసిందని, యజమానులు యూనియన్ డిమాండ్లను పెడచెవిన పెట్టి సానుకూల చర్చలకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో చర్చలు విఫలమయ్యాయని ఆయన అన్నారు.ఈ చర్చలలో రెండు జిల్లాల యజమానులు మాగంటి ప్రసాద్, బండారి వెంకన్న,సాంబశివరావు, అరవింద్,విక్రమ్ రెడ్డి,పూర్ణచంద్రారెడ్డి పాల్గొనగా తెలంగాణ టైల్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు జే.సీతారామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రామ్ సింగ్,ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదర్,కార్యదర్శి ఏపూరి వీరభద్రం, మూతి రాంబాబు, సనప రాంబాబు,శ్రీరాములు,దుర్గా ప్రసాద్, లింగ్యా,లక్ష్మీనారాయణ,రవి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల నియంత్రణకు చర్యలు తీసుకోరా



**– మద్యం మాఫియాను అరికట్టే వారే లేరా?**
**-ఎక్సైజ్ అధికారులు పట్టించుకోరా?**
**– దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలం పట్టణంలో అడుగడుగునా బెల్టు షాపులే, రాత్రి, పగలు అనే తేడా లేకుండ ఇచ్చల విడిగా మద్యం అమ్మ కాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా నడుపుతున్న మద్యం బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోరా? మద్యం మాఫియాను అరికట్టే వారే లేరా? ఇంత విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతు ఉంటే ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులను నియంత్రించాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక ఏఎంసి కాలనీలో గురువారం మద్యం బెల్టుషాపులను నియంత్రించాలనే నినాదంతో మద్యం బెల్టుషాపులకు వ్యతిరేకంగా కాలనీ వాసులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. విచ్చలవిడిగా నడుపుతున్న బెల్టుషాపులను తొలగించి మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు. మద్యం అధిక ధరలకు అమ్మడం వలన సామాన్య జనం చాలా దోపిడీకి గురవుతున్నారని అంతేకాకుండా భద్రాచలం పట్టణంలో గుడి దగ్గర, బడి దగ్గర, హాస్టల్స్ దగ్గర, ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. దీనివలన చిన్న పిల్లలు, విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోతే దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమం చేయడమే కాకుండ రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనిపై జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అల్లాడి జయరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కసిని మంజువాణి, నాళ్లారపు రాజు,ప్రమీల, జయమ్మ, జస్వంత్, మణి, వంశీ, సత్యవతి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బావోజితండాలో పిఎం విససిత భారత్ సంకల్పయాత్ర



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రధానమంత్రి వికసిత భారత్ సంకల్పయాత్ర మండల పరిధిలోని బావోజితండాలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఉద్యోగుల గ్యాస్ కనెక్షన్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన ,ప్రధానమంత్రి స్వా నిధి యోజనలతో పాటు ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం గురించి వివరించారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కింద ఏటా కుటుంబానికి 5 లక్షల ఆరోగ్య భీమా 75.77 లక్షల పైగా ఆయుష్మాన్ భారత్ కార్డులు 5.213 ఆరోగ్యశ్రీ యొక్క కేంద్రాల ప్రారంభము %జూఎ% భారతీయ జన ఔషధ పరియోజన కార్యక్రమాలు అందుబాటుధరలో నాణ్యమైన మందుల లభ్యత రాష్ట్రంలో పనిచేస్తున్న జన ఔషధీ కేంద్రాలు. సాధికారతపై మహిళలకు భరోసా. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు 13 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ప్రధానమంత్రి ముద్ర యోజన కింద ఆడవాళ్లకు రుణాలు సుకన్య సమృద్ధి యోజన కింద బాలికల పేరిట 12 లక్షల ఖాతాలు ప్రారంభము సరైన పౌష్టికతతో దేశానికి వెలుగులు నింపే మొదలైన కార్యక్రమాలు, క్షేమానికి భరోసా. రైతు సంక్షేమానికి భరోసా ప్రధానమంత్రి కిసాన్ యోజన దేశంలో తొలిసారిగా ఏడాదికి 6 వేల రూపాయలు వంతున ప్రత్యక్ష ఆదాయం మద్దతు పీఎం కిసాన్ పథకం కింద 39 లక్షల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనము సుమారు 6000 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటు మొదలైన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, ప్రశాంత్, ఆరోగ్యశాఖ నుండి డాక్టర్ స్వప్న, డాక్టర్ నూరి, బిజెపి నాయకులు టి.నరేంద్రబాబు, జల్లారపు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రోజుకి 50 వేల మందికి మాత్రమే అనుమతి

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – మకర జ్యోతి దర్శనంపై శబరిమల ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది.శబరిమలకు భక్తులు పోటెత్తుతున్న తరుణంలో ట్రావెన్కోర్ బోర్డ్ కీలక నిర్ణయం తీసుకున్నది. మకర జ్యోతి దర్శనం కోసం రోజుకి 50 వేల మందికి మాత్రమే అనుమతి ఇస్తున్నామని చెప్పారు. మహిళలు, పిల్లలు రావద్దని అప్రమత్తం చేశారు. జనవరి 10 తేదీనుంచి స్పాట్ టికెట్ బుకింగ్ రద్దు చేస్తున్నట్లు, జనవరి 14న 40 వేల మందికి, జనవరి 15న 50 వేల మందికి మాత్రమే అనుమతి ఇచ్చామని ట్రావెన్ కోర్ బోర్డ్ తెలిపింది.



## సింగరేణి నూతన సిఎండి బలరాంను కలిసిన ఐఎన్‌టియుసి నాయకులు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్0 – సింగరేణి నూతనంగా సీ అండ్ ఎండిగా బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్‌ని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జన ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్, తదితరులున్నారు.



## పిడమర్తి రవిని కలిసిన గద్దల రమేష్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవినీ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ గురువారం కొత్తగూడెం వచ్చిన సందర్భంగా శ్రీకృష్ణ హెూటల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## జగ్గారంలో నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – జగ్గారంలో భూక్యా రెడ్యానాయక్, సోనా దంపతుల కుమారుడు శివ అనూష నూతన వధూవరులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు రవి, కమటం నరేష్, జిల్లా కోఆప్షన్ ఎండి.షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ ఎమ్మెల్యే ఖదీర్, పార్టీ మండల నాయకులు ముత్తినేని వాసు, బొబ్బల నాగేష్, గాదె కేశవరెడ్డి, యువజన నాయకులు పర్వత నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎండి.రజాక్

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని రుద్రంపోర్ శ్రీ సీతారామ దేవాలయంలో గురుస్వామి అప్పుటూపల్లి రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు ఎండి.రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జక్కుల సత్తి, సుంకరి శ్రీనివాస్ అధ్వర్యంలో 16 మంది స్వాములు ఇరుముడి అనంతరం శబరిమలైకి బయులు దేరారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ మంచిగా స్వామివారిని దర్శనం చేసుకొని తిరిగి రుద్రంపూర్ రావాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి నూకరాజు, ఆర్.కె.సురేష్, రంగినేని వెంకటేశ్వర్లు, 14 నెం. సతీష్, పూదరి గట్టు, సిరంగి వెంకటేశ్వర్లు, సారయ్య, బ్యాంక్ రాధాకృష్ణ, కాపు రాజయ్య, బడే మురళి, శివ, కూరగాయల శ్రీనివాస్, చింటూ, కార్తీక్, ప్రసాద్, అమన్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయండి



**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 5,485 కోట్ల రూపాయల డైట్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ శాఖల్లో గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల్లో, జనరల్ ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళలో సకాలంలో డైట్ బిల్లులు ఇవ్వని కారణంగా విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడానికి ఆటంకంగా మారిందని అన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల అధికారులు అప్పులు తీసుకువచ్చి పెడుతున్నారనీ, ఇంట్లో స్త్రీల బంగారం కుదువపెట్టి అప్పులు తీసుకువస్తున్నారనీ, ఒక్కో వార్డెన్ గత పది నెలల కాలంలో 10 లక్షలకు పైగా అప్పులు చేసారనీ అన్నారు. పెరిగిన ధరలతో టెండర్లు చేతులెత్తేసాయనీ, నిత్యావసర వస్తువులు సంక్షేమ వసతి గృహాల అధికారులే ప్రైవేటు గా కొనుగోలు చేస్తున్నారని అన్నారు.తద్వారా విద్యార్థుల మెస్ ఛార్జీలు దుర్వినియోగమయ్యే అవకాశం ఉందన్నారు. పది, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తుండటంతో పౌష్టికాహారం అందించేందుకు దీనిని సీరియస్ అంశంగా పరిగణించి సకాలంలో డైట్ బిల్లులు విడుదలయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, రామ్‌చరణ్, కొత్తగూడెం పట్టణ గర్ల్స్ నాయకురాలు భవ్యశ్రీ, నాయకులు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న జరిగే జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి

**–టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 7వ తేదీన చర్లలో టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే జిల్లా కమిటీ విస్తృత సమావేశంను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.కిషోర్ సింగ్, ఎన్.కృష్ణ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. 23 మండలాల మహాసభలు నిర్వహించుకుని, చర్ల మండలంలో జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో దేశ,రాష్ట్ర విద్యా ,ఉపాద్యాయుల పరిస్థితులపై చర్చా, విద్యా, ఉపాద్యాయుల సమస్యల సాధన కొరకు కార్యాచరణ నిర్ణయాలు చేయడం కొరకు సమావేశం జరుగుచున్నది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, చావ రవి టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చావ దుర్గాభవాని టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యక్షులు, బి.రాజు టిఎస్ యుటిఎఫ్రాష్ట్ర కార్యదర్శిలు ముఖ్యఅతిధులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ నెల 7న జరిగే సమావేశానికి ఉపాధ్యాయులు, టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## కోర్టు డైరీ ఆవిష్కరించిన దూస జనార్ధన్



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులకు సంబంధించిన కోర్టు డైరీని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ దూస జనార్దన్ గురువారం ఆవిష్కరించారు. ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ బాడీ ఆధ్వర్యంలో న్యాయవాదుల అందరికీ నూతన సంవత్సరానికి సంబంధించిన డైరీని టేబుల్ క్యాలెండర్‌ను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దూసా మాట్లాడుతూ నిత్యం న్యాయవాదులకు ఉపయోగపడే కోర్టు డైరీ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా సీనియర్ న్యాయవాదులు, కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీస్ సర్టిఫికెట్, మెడికల్ క్లైములు, ఇతర ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కొరారు. ఈ కార్యక్రమంలో బార్‌కౌన్సిల్ మెంబర్‌తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ బాడీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ దొర, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కే.ఉమామహేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ న్యూయర్ శుభాకాంక్షలు తెలిపిన ఐటిడిఎ ఎపిఒ



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు ఐటిడిఎ ఎపిఓ జనరల్ డేవిడ్ రాజ్ గురువారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్‌కు పూల మొక్కను అందించేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ తానాజి, ఎస్వో సురేష్ కుమార్, ఆర్ఓఎఫ్ ఆర్‌డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు చిత్రపటాన్ని బహూకరించిన ఏపీడి రవికుమార్..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావుకు దారాలతో తయారుచేసిన ఆయన చిత్రపటాన్ని జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ గురువారం గండుపల్లిలోని తుమ్మల నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంతో కళారూపంగా మంత్రి తుమ్మల చిత్రపటాన్ని రూపొందించిన తీరుపై పలువురు ఏపీడి రవికుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆపేదెలా అంటే నేనున్న అంటున్న వైస్ ఎంపీపీ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్పందించే గుణం ఆయనది. గత పది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడే వారికి, మృతుల కుటుంబాలకు పినపాక వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు . గురువారం పినపాక మండలం అమరారం గ్రామపంచాయతీ జిన్నలగూడెం గ్రామానికి చెందిన పాయం బక్కయ్య కుమార్తె ప్రవళిక అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులకు దశదినకర్మలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గతంలో ప్రతి పేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి తెలియజేశారు.

## ప్రజాపాలన దరఖాస్తు లను పరిష్కరిస్తాం

**– శాసనసభ్యులు కోరం కనకయ్య**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం 12,13,14,15 వార్డులలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలాపాటి వెంకటేశ్వరరావు లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందించేందుకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఆరు గ్యారెంటీ లతో తోపాటు ఏలాంటి సమస్య ఉన్న దరఖాస్తు ద్వారా ప్రజా పాలన కార్యక్రమంలో అందించాలని కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను అధికారులు సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కమిషనర్ నవీన్, ఎమ్మార్వో కోట రవి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు కటకంచి పద్మ , సిలివేరి అనిత , వారా రవి, సంద బిందు, చీమల సుజాత , కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, ఆయా వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

